# స్కందమాతగా అమ్మవారు

**ఐదవ రోజుకు చేరిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు**

నిర్మల్ జిల్లా బాసరలోని చదువుల తల్లి కొలువైన శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగితున్నాయి. సోమవారం ఐదవ రోజు అమ్మవారు స్కంద మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి అర్చకులు విశేష అర్చన నిర్వహించి పెరుగు అన్నం నైవేద్యంగా సమర్పించారు. వేకువజామున 5 గంటల నుండి అమ్మవార్ల దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.




ప్రభాత సమాచారం
Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
మంగళవారం | 8 అక్టోబర్ 2024 | 12 పేజీలు




# మంచిర్యాలలో హైటెక్ వ్యభిచారం

- జిల్లాలో జోరుగా అసాంఘిక కార్యక్రమాలు
- నిత్యకృత్యమైన వ్యభిచారం
- సెల్ ఫోన్లలోనే అమ్మాయిలను ఎంపిక చేసుకుంటున్న వైనం..
- విటుల్లో రాజకీయ, వ్యాపార, ఉద్యోగ, ప్రముఖులు
- ఖరీదైన భవనాలు, అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, శివారు ప్రాంతాల్లో రాసలీలలు
- కస్టమర్లతో వాట్సప్ గ్రూప్‌లు
- వలలో పడుతున్న యువకులు, విద్యార్థులు
- జూదంలోనూ టాప్..
- పెరుగుతున్న గన్ కల్చర్

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ నాటి నుంచి మంచిర్యాల వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి ఉద్యోగులు, వ్యాపారస్తు లు జిల్లా కేంద్రంలో స్థలాలు కొనుగోలు చేస్తూ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ నగరం వేగంగా విస్తరి స్తోంది. జన సంచారం పెరుగుతుండటంతో అక్రమ దందా, అసాంఘిక కార్యక్రమాలు కూడా అడ్డగోలుగా విస్తరిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములు కబ్జా చేయడం, నిర్మాణాలు చేపట్టడం, ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేయడం పెరిగిపోతున్నాయి. భూ దందాలో నెలకొంటున్న వివాదాలను సెటిల్ చేయడానికి గ్యాంగ్‌స్టర్లు అవతరించా రంటే అతిశయోక్తికాదు. సెటిల్‌మెంట్లతో స్థానికంగా భయానక వాతావర ణం నెలకొంది. యువకులను చేరదీసి, వారిని మద్యం, గంజాయి సేవ నంతో పెంచి పోషిస్తూ విచ్చలవిడిగా సెటిల్‌మెంట్లు చేస్తున్నా అడిగేవారు కరువయ్యారు. వివిధ రకాల వివాదాల్లో తలదూరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

-మంచిర్యాల ప్రతినిధి, ప్రభాత సమాచారం

7లో

## రిమ్స్‌లో మరిన్ని వైద్య సేవలు

- రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్
- మెరుగైన వైద్యసేవలందించేందు కృషి
- డయాలసిస్ సెంటర్ ప్రారంభం
- కిడ్నీ వ్యాధి గ్రస్తులకు శుద్ధియంత్రాలతో ఊరట

-వివరాలు12



డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రిమ్స్ డైరెక్టర్



## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ నిర్వహణ

- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
- ప్రతిభ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ గౌస్ఆలం, క్రీడాకారులు

ప్రతిభ ఉన్న వెలుగులోకి రాని అనేక మంది క్రీడాకారులు ఉన్నారని, అలాంటి వారిని క్రీడల్లో ప్రోత్సహించేందుకు సీఎం కప్ -2024 నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సీఎం కప్ 2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇందిరా ప్రియదర్శిని మైదానం నుంచి కలెక్టరేట్ చౌక్ వరకు టార్చ్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి ఆయన టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో యువ క్రీడాకారులతో పాటు అనేక మంది యువ కులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రీడాకారులు ఎన్నో క్రీడల్లో రాణించేందుకు ఉత్సాహంతో ఉన్నారన్నారు.

నెలరోజులు గడిచినా..
## కొలిక్కిరాని సమస్య

- జైనూర్ మండలంలో ఇంకా కొనసాగుతున్న 144 సెక్షన్
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని వినతి

7




ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక



జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



# షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో షెడ్యూలు తెగల ప్రాంతాల అభివృద్ధిపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారాంలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని షెడ్యూల్డ్ తెగల ప్రాంతాలలో చేపట్టే అభివ ృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు కొరకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో విద్యుత్ శాఖ సంబంధించిన వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడే తెగిన విద్యుత్ తీగలు, సబ్ స్టేషన్ల ఏర్పాటు, 3 ఫేజ్ ఇతర సమస్యలు, షెడ్యూల్డ్ తెగల నివాసాలకు విద్యుత్ కనెక్షన్లు ఇతర పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ అంతర్గత రహదారులు మండల కేంద్రానికి అనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణాలు, పాక్షికంగా దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మిషన్ అంత్యోదయ పథకంలో భాగంగా షెడ్యూల్డ్ తెగల గ్రామాలలో ఉన్న ఖచ్చా ఇండ్లను గుర్తించాలని, ఆయా గ్రామాలలోని ఇండ్లకు త్రాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకులు, మిషన్ భగీరథ కనెక్షన్లు, పైపులైన్లు పూర్తి వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండేలా ప్రణాళిక రూపొందించాలని, అవసరమున్న ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, మొబైల్ నెట్వర్క్, ఫిష్ పాండ్స్, గ్రామపంచాయతీ కార్యాలయాలకు భవనాలు, సమగ్ర గిరిజన అభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన అభివ ృద్ధి పనులు, సామాజిక అభివ ృద్ధి కొరకు గ్రామాలలో అందుబాటులో ఉన్న భూముల వివరాలు ఇతర అన్ని వర్గాలలో అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో కనీసం 500 మంది జనాభా కలిగిన గ్రామాలలో 50 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ తెగల వారు ఉన్న గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఇందులో జిల్లాలోని దండేపల్లి మండలంలో తానిమడుగు, రాజుగూడ, కరపేట, లింగాపూర్, హాజీపూర్ మండలంలో చిన్న గోపాల్ పూర్, జన్నారం మండలంలో లోతొర్రే, హాస్టల్ తండా, కొత్తపేట, మల్యాల్, సింగరాయిపేట, కాజీపేట మండలంలో మామిడిగూడ (తండా), గర్రావుపల్లి, లంబడి తండా (కె), లంబడి తండా (డి), సోనాపూర్, వెంకటాపూర్, మద్దిగూడ, మందమర్రి మండలంలో పులిమడుగు, నెన్నెల మండలంలో కొత్తూర్, నర్వాయిపేట, జంగల్ పేట, వేమనపల్లి మండలంలో నాగారం గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఈ బాలకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి కోసం వెళ్లి..
# బావిలో పడి మహిళ మృతి

**బెజ్జూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఓ మహిళ నీటి కోసం వెళ్లి బావిలో పడి మృతి చెందిన సంఘటన బెజ్జూర్ మండలంలోని బొగుడ గూడలో సోమవారం చోటు చేసుకుంది. బెజ్జూర్ ఎస్సై మోహన్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలం బొగుడ గూడ గ్రామానికి చెందిన అల్లూరి లక్ష్మి(45)అనే మహిళ భర్త అల్లూరి లింగయ్య తో కలిసి పత్తి చేనుకు వెళ్లింది. వ్యవసాయ బావిలో నీటిని తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు. మృతురాలి భర్త లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ తెలిపారు.



## తాగిన మైకంలో భర్తతో..
# గొడవపడి వివాహిత ఆత్మహత్య

**లక్షెట్టిపేట, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలో తాగిన మైకంలో భర్తతో గొడవపడి ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చల్లంపేట గ్రామానికి చెందిన మ ృతురాలు జైనేని భీమక్క(35)కు అదే గ్రామానికి చెందిన జైనేని రవి తో 20 ఏళ్ల కిందట వివాహం జరిగింది. కూలి పనులు చేసుకుని బతికే ఆ దంపతులకు ఇంకా పిల్లలు పుట్టలేదు. ఈ విషయమై ఇద్దరు మద్యం తాగి తరచూ గొడవ పడుతుండేవారు. ఆదివారం సాయంత్రం అతిగా మద్యం తాగి భర్త పై చేయి చేసుకుని గొడవకు దిగి కొట్టింది. ఈ క్రమంలో ఇంటి గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకుని మ ృతి చెందిందని స్థానిక ఎస్సై పి. సతీష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినందున జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నందు ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 07- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం. ఎల్. సి. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన వారు తమ ఓటు నమోదు చేసుకోవాలని, పట్టభద్రుల ఎం. ఎల్. సి. కొరకు ఫార్మ్ 18, ఉపాధ్యాయుల ఎం. ఎల్. సి. కొరకు ఫార్మ్ 19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలను నింపి పాస్ ఫోటో, సంబంధిత పత్రాలు జత చేసి తహసిల్దార్ కార్యాలయం / జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమర్పించవచ్చని, ఆన్ లైన్ లో సి.ఈ.ఓ. తెలంగాణ వెబ్ సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎం.ఎల్.సి. ఓటు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ అని, ఈ అవకాశాన్ని అర్హత గల వారు వినియోగించుకోవాలని తెలిపారు.



# మంచి నీటి సహాయకులకు శిక్షణా తరగతులు



**లోకేశ్వరం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ మంచి నీటి సహాయకులకు శిక్షణ అందించారు. ఈ క్రమంలో ఎంపీడీఓ వెంకట రమేష్ మాట్లాడుతూ.. వర్ష కాలాన్ని ద ృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచి నీటిని అందించేందుకు నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో ప్రతి నెల క్లోరినేషన్ చేయాలని, పైప్‌ల లీకేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వెల్లడించారు. లేని యెడల నీరు కలుషితమై ప్రజలు ఆ నీటిని తాగి వ్యాధుల భారిన పడతారని దీన్ని దృష్టిలో పెట్టుకొని మంచి నీటి సేహాయకులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామాలలో చేతి పంపులు చెడిపోయినప్పుడు ఏవిధంగా బాగు చేయాలని, నీటి నాణ్యత ఎంత ఉండాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ శ్రీకాంత్, ఎంపీఓ సోలమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి
# ఇదే నా సవాల్

## బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
రుణమాఫీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయడాన్ని తెలంగాణ శాసనసభ బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఖండించారు. సీఎం లేఖ వాస్తవాలకు దూరంగా ఉందని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మేలు చేసేందుకే ప్రధానికి అబద్ధాలతో కూడిన లేఖ రాశారంటూ మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని, వేదిక ఖరారు చేయాలంటూ సీఎం రేవంత్‌కు ఏలేటి సవాల్ విసురుతూ లేఖ రాశారు.

## డీజే, బాణాసంచా
# వినియోగంపై నిషేధం

**సారంగాపూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మతపరమైన ఊరేగింపులో డిజే, బాణసంచా ఉపయోగించడం నిషేధం అని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. సోమవారం మండలంలోని డీజే యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హ ృదయ సంబంధ వినికిడి సంబంధ సమస్య సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో, ఇకపై నిర్మల్ జిల్లాలో ఊరేగింపుల్లో డిజె సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పై అధికారులు ఉత్తర్వులు జారీ చేసారని వెల్లడించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే పోలీసు ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.



# గిరిజనుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**ఉట్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. ఉట్నూర్ మండలం బీరుసాయిపేట్ గ్రామానికి చెందిన కొమురం రాంబాయి తనకి పై గొర్రెల లోన్ కల్పించామని, ఆదిలాబాద్ మండలం తలమాద్రి గ్రామానికి చెందిన నాగోరావ్ తనకి ట్రైకర్ పథకం నుండి లోన్ మంజూరు చేయించామని, లింగపూర్ మండలం మెడిగూడ గ్రామానికి చెందిన తొడసం భగవంత్రావు తనకు భూమి ఇప్పించమని ,ఆదిలాబాద్ మండలం తిప్పరాజగూడ గ్రామానికి చెందిన కొడప భీమ్ రావు తనకి ఏడ్ల జత ఇప్పించమని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో (ఏడియంఅండ్‌హెచ్) ఓ కుడిమేత మనోహర్,(ఏఒ) దామోదర్, (పిఎచ్ఒ)సందీప్ కుమార్,జెడి ఎమ్ నాగభూషణం (పేసా కోఆర్డినేటర్) వసంతరావు, డిపిఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాలను భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ అన్ఎంప్లాయిడ్ అసోసియేషన్ ప్రతినిధులు తమ దరఖాస్తులో జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహించబోయే డి.ఎస్.సిలో ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆప్ జిల్లా అధ్యక్షులు నల్ల నాగేంద్ర ప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ లో గల తోళ్ల వాగును ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి పరిసర ప్రాంతాల ప్రజలను వరద ముప్పు నుండి రక్షించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణం 2వ వార్డు గ్రౌండ్ బస్తీవాసులు తమ బస్తీలో ఒక వ్యక్తి దారి ఆక్రమించుకొని బోర్ ఏర్పాటు చేసి, వాటర్ సంపు నిర్మించుకుని నడిచేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఈ విషయము తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్. ఎం. పనిచేసిన బొలిశెట్టి వేణు 2023-24 ఒకేషనల్ సెలెక్షన్ మొదటి పోస్టులు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన మేరుగు గట్టయ్య తాను క్యాతనపల్లి శివారులో కొనుగోలు చేసిన భూమికి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం మాల గురజాల గ్రామానికి చెందిన దుర్గం సుధీర్ తాను ధరణి పోర్టల్ లో పట్టా భూమిగా అని సవరించాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నానని, పరిశీలించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామానికి చెందిన కుటికెల అశోక్ తాను వాటర్ మెన్, ఇంటి బిల్లులు వసూలు పని చేస్తున్నానని, తనకు అదనపు కరెంటు పని అప్పగించడంతో తన విధులు సక్రమంగా నిర్వహించ లేకపోతున్నానని, తన విధులు చేసుకునేలా అవకాశం ఇవ్వాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 30 దరఖాస్తులు అందాయని, దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చడమే భోజన్న బువ్వ ప్రధాన లక్ష్యం

**ఉట్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంగా ప్రతి సోమవారం బొజ్జన్న బువ్వ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెడ్మ బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు పేర్కొన్నారు.సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట బొజ్జన్న బువ్వ అన్నదాన సత్రంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. సంవత్సరం పైగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చమన్నారు. పేదల ఆకలి తీర్చడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జైవంతరావు, మెస్రం నగేష్,మోబిన్, పాల్గొన్నారు.

## దుర్గాదేవి వద్ద సామూహిక కుంకుమార్చన పూజలు

**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని మహాలక్ష్మి గల్లీలో శ్రీ సర్వశక్తి దుర్గా మాత వద్ద సోమవారం సామూహిక కుంకు మార్చన పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య కుంకుమార్చన పూజలను నిర్వహించారు. ముందుగా దుర్గా దేవికి మొక్కులను చెల్లించుకొని సుమారు 50 మంది మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తులందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. సామూహిక కుంకుమార్చన పూజలు పాల్గొని మహిళలందరికీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సభ్యులు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.





## దుర్గాదేవికి కాంగ్రెస్ నాయకుల పూజలు

**కడెం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
కడెం మండలంలోని లింగాపూర్‌లో దుర్గా దేవీ నవరాత్రులని పురష్కరించుకొని గ్రామస్తులు భక్తి శ్రద్దలతో దుర్గా మాత వద్ద ఏర్పాటు చేసిన కుంకుమ అర్చన మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు సతీష్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముస్కు రాజు రెడ్డి యాదగిరి సత్యం చారి రాజన్న ఆలయ కమిటీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదియోగి ముందు అరకొట్టిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం





**ఇచ్చోడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
తమిళనాడు కోయంబత్తూర్ ఈషా యోగ సెంటర్లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా... ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి తరపున ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్.. ఖిక్రీ.. డెంసా.. గుస్సాడి.. బృందాలు పాల్గొని ఆది యోగి ముందు తమ నృత్య ప్రదర్శనతో అదరగొట్టేశారు. ఈ సందర్భంగా కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం తరుపున మాకు ఈ అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని శివుడు ధ్యానం కూర్చోడానికి ఈ కోయంబత్తూర్‌లోని ఈశా యోగ సెంటర్ వద్ద కొలువు దీరాడని అలాంటి పుణ్య ప్రదేశంలో మేము మా ప్రదర్శనని చెయ్యడం అదృష్టంగా భావిస్తున్నాను అని మేము చేసిన ప్రదర్శనాకు గను బహుమతిగా శివుని మెడలోనీ రుద్రాక్ష లింగ భైరవి అమ్మవారి దివ్య పాదాల చిత్రపటాన్ని కళాకారులందరికీ సాధువులు సంతుల చేతుల మీదగా బహుకరించారనీ మరియు మాకు ఇట్టి అవకాశాన్ని కల్పించిన మా గురుదాసి గారికి మరియు ఇతర పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. మా గురుదాసి మాట్లాడుతూ. శాస్త్రీయ సంగీతం, కర్ణాటక సంగీతనికి భిన్నంగా ఈ ఆదివాసీ ఖిక్రీ ప్రదర్శన ఉందని వారు పడిన లింగాణ పాట స్వరమును వినడానికి ఎంతో మధుర నియంగా ఉందని ఆ పరమశివుని చేతిలో మోగే డమరుకం ఈరోజు ఇక్కడికి వచ్చి మోగిస్తూ ఉంటే ఇక్కడి ప్రజలంతా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా వీక్షించి అభిమానించారని అన్నారు మరియు డెంసా గుస్సాడి నృత్యాలలోని వేషాధారణ రమనీయం ఎంతో అదుతేంగా రంగరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ కార్యదర్శి ఆనంద్ ఖీక్రి వైద్య కారులు కాత్లే లక్ష్మణ్ డెంసా బృంద నాయకురాలు సలాం జల్కార్ దేవి గుస్సాడీ బృంద నాయకులు మెస్రం ప్రకాష్ సభ్యులు గంగారాం రాము తులసి సరస్వతి వనిత సుజాత అనుషయ లలిత బోవెన్ రావు జగదీష్ అనీల్ గజనంద్ దత్తు లక్షవ్ ఉషియన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రానికి కేంద్రానికి చెందిన అజ్మీరా ప్రత్యూష గారికి 36,000, ఆసిఫాబాద్ కేంద్రానికి చెందిన మోహద్ సాహిదిక్ పాషా 60,000/, కాగజ్‌నగర్ పట్టానికి చెందిన ఎండి వాసీం 42,000, బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన పి నాగమణి 32,000, ఎల్లూరు గ్రామానికి చెందిన సీచ్ అనితా, 24,000 రూపాయల విలువగల చెక్కులను సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరంలాంటిది అని అన్నారు.నిరుపేద కుటుంబానికి ఈ పథకం అందే విధంగా పథకంలో ఎలాంటి అవకతవకలు జారకుండా తమ ప్రజా ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రి పాలైన పెద ప్రజలు సిఎం సహాయనిది పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్ హుసేన్,మహేష్ కుమార్, మురళీ గౌడ్ మరియు తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కాగజ్‌నగర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం రూ.13 లక్షల 69 వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజ లందరూ విరివిగా సీఎంఆర్ఎఫ్ పథకాన్ని వినియో గించుకోవాలని, ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



## బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మహమ్మద్ ప్రవక్త పై ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగానంద్ పై చట్టపరంగా చేరిన తీసుకోవాలని జమియత్ ఉలమా-ఎ-హింద్ ముథోల్ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాము అందించారు. ఈ సందరరేగా ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో సైతం మహమ్మద్ ప్రవక్త కు వ్యతిరేకంగా మాట్లాడాలని తెలిపారు. ఈ రకమైన చర్యలు భారత రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఎస్సై సాయి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. సమాజంలో వైశ్యమ్యాలు సృష్టించడానికి ప్రయత్నించే వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జమియత్ ఉలేమా-ఎ- హింద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ధమ్మచక్ర పరివర్తన

## దినోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం

**భైంసా, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

68 బౌద్ధదమ్మ చక్ర ప్రవర్తన దినోత్సవాన్ని విజయదశమి రోజు భైంసా లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని బౌద్ధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్‌ను సాధారంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ చంద్రే, న్యాయవాదులు ప్రసంజిత్ అగ్రే, దేవిదాస్ హాసిడే, నాయకులు గిరిధర్ జంగ్మే, ప్రభాకర్ గడపాలే ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు ధర్మాజీ చందనే, రాజారాం దాసరి ,లక్ష్మణ్ జాడే, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గంగాధర్ దగ్డే, ఆనందరావు బోతే, తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత వద్ద కుంకుమ పూజలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట సాయి గణేష్ భక్తి మండలి గోదావరి రోడ్డు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి అందులో భాగంగా దుర్గమ్మతకు రంగురంగుల గాజులతో మహిళలు అలంకరించారు సోమవారం దుర్గామాత వద్ద నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందరరేగా మున్సిపల్ చైర్మన్ నలమాసు కాంతయ్య జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం రమేష్ దుర్గామాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం గట్ల సతీష్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినా అన్న ప్రసాద వితరణ నిర్విరామంగా కొనసాగింది. కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వన్యప్రాణుల సంరక్షణతో పర్యాటక అభివృద్ధి



### డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్

**కాసిపేట, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ధర్మారావుపేట అటవీ సెక్షన్ పరిధిలో సోమవారం అటవీ శాఖ అధికారులు అటవిక్షేత్రాదికారి బెల్లంపల్లి బీట్ అధికారి పూర్ణచందర్ ఆదేశాల మేరకు వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా బుగ్గగూడ గ్రామంలో గ్రామస్తులకు అటవీ, వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో వన్యప్రాణుల సంరక్షణకు పాటు పడి వాటి మనుగడ అడవుల్లో ఉండేట్టు చేస్తే,మనకు రానున్న రోజుల్లో పర్యాటకం ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు.అలాగే కొత్తగా వచ్చిన వన్యప్రాణి సంరక్షణ చట్టం గురించి వివరిస్తూ నేరం రుజువు అయితే ,అంతకు ముందు ఉన్న శిక్షలకు, రెట్టింపు శిక్షలు ఖరారు చేసారని అన్నారు.పంట రక్షణ కోసం సోలార్ విద్యుత్తు మాత్రమే వాడాలని, కరెంట్ వైర్లు పెట్టినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ మన పరిసరాల్లో సీతాకోక చిలుకల ఉద్యానవనం, పక్షులను వీక్షించడానికి బుగ్గ చెరువు వద్ద బర్డ్స్ వ్యూ పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే బుగ్గ దేవాలయ పరిసర ప్రాంతాలు ప్లాస్టిక్ రహిత ప్రదేశంగా చేయాలని, అడవిలోనీ వన్య ప్రాణులు, కోతులకు ఆహారం బయట నుండి ఇవ్వడం వల్ల,ప్లాస్టిక్ వ్యర్థాలు తిని చాలా అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితులు మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ కుమారస్వామి,వాచర్ పోశం పాల్గొన్నారు.

## దుర్గకు ఆర్థిక సాయం అందజేత



**తానూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బెల్‌తరోడా గ్రామంలో ఇటీవల తల్లిని కోల్పోయిన దుర్గకు ఎంఎస్ బడి. కామ్ ఉపాధ్యాయుల ద్వారా తనవంతు చేయూతగా రూ.60,000లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కులకరి గజనన్ రావు, గౌతమ్, ప్రకాష్, మహేష్, కల్వకోట కార్తీక్, మాజీ సర్పంచ్ గోప సాయినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వరగిరి నృత్యోత్సవంలో జన్నారం విద్యార్థుల ప్రతిభ



**జన్నారం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

భద్రాద్రి సంస్కృత వారధి ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీస్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన నృత్యోత్సవం కార్యక్రమంలో జన్నారం పట్టణానికి చెందిన నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు అదుతే ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందరరేగా భద్రాద్రి సాంస్కృతిక వారధి ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభ కు గాను ప్రశంస పత్రాలతో పాటు శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు ఈ సందరరేగా డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ మాట్లాడుతూ నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు ప్రత్యేక లశుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి సాంస్కృతిక వారధి నిర్వాహకులతో పాటు నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల అందజేత



**దండేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి అమ్మ ఫౌండేషన్ స్వఛరేద సేవ సంస్థ ఆధ్వర్యంలోరెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులను సోమవారం ఆమెకు అందజేశారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మీరు ఫౌండేషన్‌కు బర్తడే, పెళ్లిరోజుకు పంపించే నగదులనుపేదవారికి వస్తువు ఆర్థిక రూపంలో అందించడం మా బాధ్యతగా భావించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కట్ట వెంకటేష్.. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, అల్లంల కుమారస్వామి యాదవ్.. కార్యదర్శి గడి కొప్పుల వినోద్. సభ్యులు. గడిపల్లి సత్తయ్య.. జాడి సత్యములు పాల్గొన్నారు.



### వామపక్షాల ఆధ్వర్యంలో

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**బెల్లంపల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేయడం జరిగింది. వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడండి పాలస్తీనా, (గాజ) పై మారణ హెూమం మొదలై అక్టోబర్ 7 నాటికి సంవత్సరమైన సందరరేగా, వామపక్ష పార్టీల పిలుపులో భాగం గా, దేశవ్యాప్తంగా ,ప్రపంచవ్యాప్త నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మధ్య ఆసియాలో పాలాస్తినా పై ఇజ్రాయిల్ అక్టోబర్ 7,2023న యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని, అక్టోబర్ 7 ,2024 నాటికి సంవత్సరం పూర్తవుతుందన్నారు. ఈ యుద్ధంలో ఇప్పటికే 50 వేల మంది ప్రజలు చనిపోయారని పిల్లలు, స్త్రీలు లక్ష్యంగా చేసి గాజా ప్రాంతాన్ని స్మశాన భూమిగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తి నాకు మద్దతు నిస్తున్న సిరియా, ఇరాన్, ఎమెన్, లెబనాన్ తదితర దేశాలపై దాడులను కొనసాగిస్తున్నదని అంతర్జాతీయ న్యాయ సూత్రాలను యునైటెడ్ నేషన్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ తీర్మానాలను అమలు చేయని ఇజ్రాయిల్ పై ఏ చర్యలు తీసుకోని ఇజ్రాయిల్ పై పాలస్తినా దాడులను ఖండించిన ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఆత్మరక్షణ కోసం హమాస్, హిస్బుల్లా దాడులను మాత్రం ఖండిస్తుందన్నారు.భద్రతామండలి అగ్రరాజ్యాల జేబు సంస్థలుగా మారాయని ఈ స్థితిలో పాలస్థినాపై చేస్తున్న దాడులను ఆపాలనీ, యుద్ధ విరమణపాటించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా,జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, భూమయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఆర్. చరణ్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, శంకర్, తిరుపతి, టిడిపి సీనియర్ నాయకులు టి. మణి రాంసింగ్, గైని తిరుపతి,ఎ.శ్రీనివాస్, విక్రమ్ సింగ్, జి.శంకర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## సీఎం కప్ టార్చ్ ర్యాలీలో మంచిర్యాల కలెక్టర్ వెంకటేష్‌దోత్రే






**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3వ తేదీన రాష్ట్రంలోని జిల్లాలను కలుపుతూ ప్రారంభించిన సి.ఎం. కప్ టార్చ్ ర్యాలీ జిల్లాలో కొనసాగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ప్రారంభమైన ర్యాలీ నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వద్ద ముగిసిందని తెలిపారు. జిల్లాలో బెల్లంపల్లి చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, గుడి పేట నుండి నిర్వహించిన ర్యాలీలో 13వ పటాలము కమాండెంట్ వెంకట రాములు, డీఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్పోర్ట్స్ అథారిటీ డి.డి. అలెక్స్, నోడల్ అధికారి, ఇన్స్పెక్టర్ మధు, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ అధికారి దుర్గాప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తర తెలంగాణను

# ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా

### పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్‌రెడ్డి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పట్టభద్రుల ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయంతో పాటు బార్‌అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్, కుమురం భీం విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఒక సేవకు డిలా పనిచేస్తానని అన్నారు.అలాగే విద్యారంగ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# తోళ్ళవాగు కబ్జాకు గురైంది

**నస్పూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల తోళ్లవాగు కబ్జాకు గురైందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నస్పూర్, మంచిర్యాల పట్టణాల మధ్యలో గల తోళ్లవాగును ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలలో విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఫలితంగా వాగు ఉనికి ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది వర్షాకాలంలో వాగు నీటి ఒత్తిడికి గురై నివాస గృహాల్లోకి వరద ప్రవాహం చేరిందని, ప్రజలు భయాందోళనలకు గురయ్యారని అన్నారు. ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆర్థిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఎక్కడెక్కడో వాగులో మట్టి పోసి కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరి చెర నుండి వాగులను రక్షించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన మున్సిపల్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారికి ఇరువైపులా తోళ్లవాగుకి ఆనుకొని ఉన్న బహుళ అంతస్థులను తొలగించి బఫర్ జోన్ నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి



**శ్రీరాంపూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
సింగరేణి యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాల నుండి కార్మికులకు కార్మికులతో పాటు ఇటీవలే రిటైర్, మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికులకు కూడా చెల్లించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం(ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా అన్నారు. సోమవారం ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గతంలో రిటైర్డ్, మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికులకు కూడా సింగరేణి కార్మికులతో పాటే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించే వారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు యాజమాన్యం రిటైర్, మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని ఆరోపించారు.

వేజ్ బోర్డు పరిష్కారం జరిగి నెలలు గడుస్తున్నా రిటైర్ కార్మికుల పెన్షన్ రివైజ్ అవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి లాభాల్లో వాటా, దీపావళి బోనస్ రిటైర్, మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికులకు చెల్లించాలని, పెరిగిన పెన్షన్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 82 మంది దరఖాస్తుదారులు దరఖాస్తులు సమర్పించారని ఆన్నారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ అనంతరం జిల్లా పాలనాధికారి ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై అధికారులతో మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ రోజు అర్జీ సమర్పించిన మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు రెండు మూడూ రోజుల్లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో కొంతమంది జిల్లా అధికారులు సంజయ్ గాంధీ పాల్ టెక్నిక్, లైబ్రరీ, కమర్షియల్ టాక్స్, తదితర శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో, తప్పనిసరిగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదులలో హాజరు కావాలని ఆదేశించారు. టీచర్ల నియామక పత్రాలుహైదారాబాద్‌లో సీఎం చేతుల మీదుగా తీసుకొనున్నందున ఆర్టీసీ బస్ ఏర్పాటు చేయాలని డీఎం ను ఆదేశించారు. అనంతరం పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని ఆన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా విద్యుత్, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యం, పెన్షన్, రుణమాఫీ, టీచర్స్ లకు సంబంధించిన 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాల (స్కాలర్‌షిప్) నిధులు విడుదల చేసింది. సుమారు రూ.1503 కోట్లను రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పాత పింఛన్

# విధానాన్ని అమలు చేయాలి

**జన్నారం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం పాత పింఛన్ విధానం వెంటనే అమలు చేయాలని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ స్థానంలో పాత పింఛన్ పునరుద్ధరణ ప్రకటనకు అనుకూలంగా జీవోను జారీ చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, జార్కండ్, హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పాత పింఛన్ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా పాత పింఛన్ వర్తింపజేస్తూ జీవో జారీ చేయాలని కోరారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. నాయకులు ప్రకాష్, కాంతయ్య పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# స్టైలిష్ లుక్ లో మహేశ్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబీ 29. సూపర్ స్టార్ మహేశ్ బాబు డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా తెరకెక్కనున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే నెలకొన్నాయి. మహేశ్ బాబు ఈ సినిమా కోసం కంప్లీట్ కొత్త అవతారంలో కనిపించబోతున్నాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే లాంగ్ హెయిర్, పోనీ టెయిల్‌తో కనిపించిన ఈ స్టార్ యాక్టర్ మరో లుక్‌లో కనిపించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ సినిమా కోసం మహేశ్ బాబు మరోసారి మేకోవర్ మార్చేసుకుని.. కొత్తకొత్త గెటప్స్‌లో కనిపిస్తూ నెట్టింట సందడి చేస్తున్నాడు. తాజాగా మహేశ్ బాబు ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కు వెళ్తున్న సమయంలో ఎయిర్‌పోర్టులో లాంగ్ హెయిర్, గడ్డం, రెడ్ క్యాప్, హుడీ వేసుకుని స్టైలిష్‌గా కనిపించాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.









## రజనీ వల్లే లింగ ఫ్లాప్..

**సూపర్ స్టార్ రజనీకాంత్**పై కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కె.ఎస్.రవికుమార్ ఆరోపణలు చేశారు. తమ కాంబోలో వచ్చిన లింగ ఫ్లాప్ కారణం వివరించారు. ఆ సినిమా ఎడిటింగ్‌లో రజనీ కాంత్ జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవి కుమార్ ఈ ఆరోపణలు చేస్తూ, సినిమా పరాజయం గురించి చెప్పుకొచ్చారు. "లింగ్ ఎడిటింగ్ విషయంలో సూపర్ స్టార్ రజనీ కాంత్ జోక్యం చేసుకున్నారు. సీజేఐ (కంప్యూటర్ గ్రాఫిక్స్) చేసేందుకు నాకు ఏ మాత్రం కూడా సమయం ఇవ్వలేదు. సెకండాఫ్ మొత్తాన్ని పూర్తిగా మార్చేశారు. అనుష్కతో ఉండాల్సిన ఒక సాంగ్, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్‌ను తీసేశారు. ఆర్టిఫిషియల్‌గా ఉండే బెలూన్ జంపింగ్ సీన్ కూడా ఆయనే జోడించారు. మొత్తంగా లింగ చిత్రాన్ని గందరగోళం చేసేశారు" అని రవి కుమార్ కీలక కామెంట్స్ చేశారు.



ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా, దర్శకుడు కె.ఎస్.రవి కుమార్‌కు కోలీవుడ్‌లో మంచి దర్శకుడిగా గుర్తింపు ఉంది. రజనీ కాంత్‌తో కలిసి ఆయన గతంలో ముత్తు, నరసింహ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించి భారీ విజయాన్ని సాధించారు. అనంతరం వీరి కాంబినేషన్‌లో 2014లో లింగ సినిమా వచ్చింది. భారీ అంచనాలతో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను అందుకుంది. మంచి వసూళ్లనే అందుకున్నప్పటికీ డిజాస్టర్ టాక్‌ను అందుకుంది.

## దేవర@ రూ.466 కోట్లు

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన లేటెస్ట్ మూవీ 'దేవర'. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం స్పీడు తగ్గించకుండా వసూళ్లు రాబడుతోంది. ఈ చిత్రానికి ఆల్ ఏరియాస్‌లో ట్రెమెండస్ రెస్పాన్స్ దక్కింది. 'దేవర' దండయాత్రం మొదలై పది రోజులు పూర్తయినా, కలెక్షన్ల వర్షం మాత్రం కురుస్తూనే ఉంది. గ్లోబల్ బాక్సాఫీస్ దగ్గర 'దేవర' ర్యాంపేజ్ చూసి అభిమానులతో పాటు సినీ క్రిటిక్స్ కూడా ఆశ్చర్యపోతున్నారు. ఈ సినిమా పది రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా ఏకంగా రూ.466 కోట్లుకు పైగా వసూళ్లు సాధించిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక దసరా వరకు మేజర్ సినిమాలేవీ లేకపోవడంతో, దేవర తన ర్యాంపేజ్ కొనసాగిస్తాడని అందరూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.




## దీపావళికి పొట్టేల్..

హీరోయిన్ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

- జోరుగా అసాంఘిక కార్యక్రమాలు
- నిత్యకృత్యమైన వ్యభిచారం
- సెల్‌ఫోన్లలోనే అమ్మాయిల ఎంపిక
- విటుల్లో రాజకీయ, వ్యాపార, ఉద్యోగ ప్రముఖులు
- ఖరీదైన అపార్ట్‌మెంట్లు, హోటళ్లలో రాసలీలలు
- కస్టమర్లతో వాట్సప్ గ్రూప్‌లు
- వలలో పడుతున్న యువకులు, విద్యార్థులు
- జూదంలోనూ టాప్..
- జిల్లాలో పెరుగుతున్న గన్ కల్చర్



# మంచిర్యాలలో హైటెక్ వ్యభిచారం

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ నాటి నుంచి మంచిర్యాల వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి ఉద్యోగులు, వ్యాపారస్తు లు జిల్లా కేంద్రంలో స్థలాలు కొనుగోలు చేస్తూ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ నగరం వేగంగా విస్తరిస్తోంది. జన సంచారం పెరుగుతుండటంతో అక్రమ దందా, అసాంఘిక కార్యక్రమాలు కూడా అడ్డగోలుగా విస్తరిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములు కబ్జా చేయడం, నిర్మాణాలు చేపట్టడం, ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేయడం పెరిగిపోతున్నాయి. భూ దందాలో నెలకొంటున్న వివాదాలను సెటిల్ చేయడానికి గ్యాంగ్‌స్టర్లు అవతరించా రంటే అతిశయోక్తికాదు. సెటిల్‌మెంట్లతో స్థానికంగా భయానక వాతావర ణం నెలకొంది. యువకులను చేరదీసి, వారిని మద్యం, గంజాయి సేవ నంతో పెంచి పోషిస్తూ విచ్చలవిడిగా సెటిల్‌మెంట్లు చేస్తున్నా అడిగేవారు కరువయ్యారు. వివిధ రకాల వివాదాల్లో తలదూరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

### జూదంలోనూ టాప్..

జిల్లాలో జూదం జోరుగా సాగుతోంది. పోలీసుల తనిఖీల్లో పలువురు పట్టుబడుతున్నారు. ఈ నెల 8న రాత్రి మార్కెట్ ఏరియాలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 10 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాడుల సందర్భంగా రూ. 52,320 నగదు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో పట్టుబడ్డ వారిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తులు ఉండటం గమనార్హం.

గత నెల 9న అశోక్ రోడ్డులోని ఓ ఇంట్లో పేకాట ఆడుతుండగా ఏడుగురు పట్టుబడ్డారు. బెల్లంపల్లి, జైపూర్ పోలీస్ సబ్‌డి విజన్ పరిధిలోనూ పేకాట దందా కొనసాగుతోంది. గత నెల 10న బెల్లంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్‌న గర్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఏడుగురు, తాళ్లగురి జాల పోలీస్‌స్టేషన్ పరి?ధిలో ఎనిమిది మంది, కోటపల్లి పోలీస్ పరిధిలోని రాపన్‌పల్లి అటవీ ప్రాంతంలో ఏడు గురు, పారుపెల్లి శివారులో పేకాడుతున్న నలుగురు, రా మకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెట్లపొదల్లో పేకాట ఆడుతుండగా ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు.

### పెరుగుతున్న గన్ కల్చర్..

జిల్లాలో తుపాకుల వినియోగం పెరుగుతోంది. ఈ నెల 5న జిల్లా కేంద్రంలోని ఏసీసీలో తుపాకీతో బెదిరించిన పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నెన్నెల మండలానికి చెందిన జితేందర్ భార్యను కలవడానికి ఏసీసీకి రాగా అక్కడే ఉన్న అన్వేష్ అనే వ్యక్తి తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. జితేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితునితోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద తుపాకీతోపాటు ఓ ఎయిర్ పిస్టల్, రెండు కత్తులు లభ్యమయ్యాయి. గతంలో ఓ స్థలం వివాదంలో గోదావరి సమీపంలో శంకర్‌గౌడ్ అనే వ్యక్తిపై మరో వ్యక్తి తుపాకీతో కాల్పులు జరిపి హతమార్చాడు. జిల్లా కేంద్రంలోని ఐబీ గెస్ట్ హౌజ్ వద్ద సెటిల్‌మెంట్లు చేస్తూ గన్‌తో బెదిరించిన కేసులో మల్లారెడ్డి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నస్పూర్‌లో ఓ ఇంట్లో డమ్మీ తుపాకులతో బెదిరింపులకు గురి చేసిన సంఘటన వెలుగు చూసింది. పలువురు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గ్యాంగ్‌స్టర్లు, రాజకీయ నాయకుల వద్ద లైసెన్సులు లేని తుపాకులు జిల్లా కేంద్రంలోనే పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. రోజురోజుకూ విస్తరిస్తున్న అసాం ఘిక కార్యకలాపాలను పోలీసుశాఖ కూకటి వేళ్లతోసహా పెకిలించడం ద్వారా ప్రజల భయాందోళనలను దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### నిత్యకృత్యమైన వ్యభిచారం..

జిల్లా కేంద్రంలో వ్యభిచారం ఈ మధ్యకాలంలో నిత్యకృత్యమైంది. బెల్లంపల్లి చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ నాయకుడికి చెందిన సాయి రెసిడెన్సీ లాడ్జీలో ఇటీవల వ్యభిచారం నిర్వహిస్తుండగా పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. 20 రోజుల వ్యవధిలో అదే లాడ్జిలో పలువురు వ్యభిచారం చేస్తూ పట్టుబడటం సంచలనం సృష్టించింది. మొదటి సారి లాడ్జి ఓనరే ఇద్దరు మహిళతో వ్యభిచారం చేస్తూ పట్టుబడగా, ఈ నెల 7న వివిధ ప్రాంతాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు మహిళలతో వ్యభిచారం చేస్తూ పోలీసులకు చిక్కారు. సదరు లాడ్జిలో రెండు గంటలు రూం బుక్ చేస్తే రూ.1100 చార్జీ వసూలు చేస్తున్నారు. జన్మభూమి నగర్‌లోని ఓ గెస్ట్‌హౌజ్‌లో స్థానికులు కొందరు వ్యభిచారం చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడులు జరిపి అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల దృష్టికి వచ్చింది కొన్ని సంఘటనలే అయినా గుట్టుచప్పుడు కాకుండా లాడ్జీలు, ప్రైవేటు బిల్డింగుల్లో వ్యభిచారం జోరుగా సాగుతోంది.

# నర్సరీల బాధ్యతల నుంచి తప్పించాలి

**కోటపల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

నర్సరీల బాధ్యతల నుంచి తమను తప్పించాలని సోమవారం డీఆర్‌డీఏ పీడీ కిషన్‌కు కార్యదర్శులు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో అప్పులు చేస్తూ పంచాయతీలను నడుపుతున్నామన్నారు. పంచాయతీల నిర్వహణ ఇప్పటికే భారం అవుతుండగా నర్సరీలను ఏర్పాటు చేయాలని మండల అధికారులు ఆదేశించారన్నారు. ఎర్రమట్టి, ఇసుక, ఎరువు, ప్రైమరీ బెడ్‌ల కోసం సిమెంటు, రింగులు, విత్తనాలు, నీటి సౌకర్యం, భూమి రెంటు, గ్రీన్ షెడ్ నెట్ తదితర కొనుగోలుకు ఖర్చులు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. నర్సరీల బాధ్యతల నుంచి తమను తప్పించి ఉపాధిహామీ సిబ్బందికి అందించాలని కోరారు.



# స్వయం సేవక్ పథసంచలన్‌లో కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్‌నగర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

కాగాజ్‌నగర్ పట్టణంలోని సుప్రభాత్ స్కూల్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మంచిర్యాల శాఖవారి ఆధ్వర్యంలో 3రోజులు ప్రారంభిక వర్గా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వయం సేవక్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమ ముగింపు సందర్భంగా కాగాజ్‌నగర్ పట్టణలోని ప్రధాన వీధుల గుండా పథసంచలనా చేస్తూ ఎస్పీఎం క్రీడా మైదానానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవంలో పాల్గొన్నారు.



# నెలరోజులు గడిచినా కొలిక్కిరాని సమస్య

## జైనూరులో కొనసాగుతున్న 144సెక్షన్ - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**జైనూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

జైనూరు మండలంలో పోలీసులు విధించిన ఆంక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సెప్టెంబరు4న మండలానికి చెందిన ఆదివాసీ మహిళపై జరిగిన లైంగిక దాడికి నిరసనగా ఇరువర్గాల మధ్య జరిగిన విధ్వంసకాండతో జైనూరు మండలం అట్టుడికిపోయింది. దీంతో పోలీసు ఉన్నతాధికారులు ఏజెన్సీ మండలాలతోపాటు జైనూరులో నిషేదాజ్ఞలు విధించారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు జైనూరులో 144 సెక్షన్ అమలు చేశారు. నెలరోజులు పూర్తయిన సమస్య కొలిక్కిరాకపోవడంతో 144 సెక్షన్‌ను యథావిధిగా కొనసాగించడంతో సాధారణ జనాలు అవస్థలు పడుతున్నారు. ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేయడంతో బ్యాంకింగ్, మీసేవా కేంద్రాల్లో పనులు నిలిచిపోయాయి. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతుండగా ప్రైవేటు పాఠశాలలు మాత్రం తెరుచుకోలేదు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరుచుకోకపోవడంతో నిత్యావసర సరుకుల కోసం జనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తాజాగా ఇరువర్గాల నాయకులతో వేర్వేరుగా చర్చలు జరిపినా ఫలితమివ్వలేదు. దీంతో జైనూరులో ఆంక్షలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..

సెప్టెంబరు4 నుంచి జైనూరులో 144 సెక్షన్ అమలులో ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఘటన జరిగిన 10 రోజుల వరకు ఆంక్షలను కఠినతరం చేయగా నిత్యావసర సరుకుల కోసం కొంత సడలింపు ఇచ్చారు. దుకాణాలు పూర్తిగా మూసివేసి ఉంచడంతో నిత్యావసరాల కొనుగోలు కోసం ఉట్నూర్, కెరమెరి, ఆసిఫాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక రోజు వారి కూలీ పనులు చేసుకునే వారి పరిస్థితి మరీ దయనీయంగా మారింది. అటు పనిలేక ఇటు డబ్బులులేక పస్తులుండాల్సిన పరిస్థి తులు ఉత్పన్నమవుతున్నాయి. జైనూరు మండల కేంద్రం నుంచి బస్సుల రాకపోకలకు అనుమతులిచ్చినా జైనూరు మండల కేంద్రానికి ఇరువైపుల రెండుకిలోమీటర్ల దూరంలోనే ప్రయాణికులను దింపివేస్తున్నారు. అక్కడే ఎక్కించుకుంటున్నారు. జైనూర్‌లో బస్సులను ఆపడం లేదు. పోలీసులు చెక్‌పోస్టులు, పికెటింగ్‌లను ఏర్పాటుచేసి తనిఖీలను నిర్వహిస్తున్నారు.

### కొలిక్కిరాని సమస్య..

జైనూరులో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఇరువర్గాల నాయకులతో వేర్వేరుగా చర్చలు కొనసాగిస్తున్నారు. ఆదివాసీసంఘాల నాయకులు ఆదివాసీ చట్టాలను పకడ్బం దీగా అమలు చేయాలని, గిరిజనుల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన 1/70, పెసా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి నివసిస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుండగా, మరో వర్గం నాయకులు వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, ట్రేడ్‌లైసెన్స్‌లు ఇప్పిస్తే వ్యాపారాలు కొనసాగిస్తామని కోరుతున్నారు. దీంతో ఆదివాసీ సంఘాల నాయకులు దుకాణాలకు ట్రేడ్‌లైసెన్స్‌లు గిరిజనేతరులకు ఇవ్వవద్దని వాటిని తమకే ఇవ్వాలని పట్టుబట్టడంతో చర్చలు కొలిక్కిరావడం లేదని తెలుస్తోంది. దీంతో జైనూరులో 144సెక్షన్ యథావిధిగా కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం.

## సామాజిక కార్యకర్తకు
# వివేకానంద అవార్డు



**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రాజ్ కుమార్ బాశెట్టికి స్వామి వివేకానంద 2024 జాతీయ అవార్డును పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన దక్షిణ భారతదేశ బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ రచయితల సమ్మేళనంలో అవార్డును బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా తీసుకోవడం అందుకున్నారు. గుండె పోటు వచ్చినప్పుడు చేయవలసిన (సిపిఆర్) సైబర్ క్రైమ్ నేరాలు, పర్యావరణ పరిరక్షణ, నవ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయుని పాత్ర, స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశం, చరిత్రకు సజీవ సాక్షాలు నాణాలు అంశాల పైన చేస్తున్న సామాజిక సేవను దృష్టిలో పెట్టుకొని అవార్డు వచ్చినట్లు పేర్కొన్నారు.

## జన్నారంలో ఎమ్మెల్యే
# బొజ్జు పటేల్ విస్తృత పర్యటన

**జన్నారం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని కామన్పల్లి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని అటవీ కార్యాలయ సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ ఓ,ఎఫ్‌బిఓల వసతి గృహాలను ప్రారంభించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశంలో జాతీయ వైల్డ్ లైఫ్ వారోత్సవాల సందర్భంగా పలువురు అటవీ అధికారులు అడవి అభివృద్ధికి వన్యప్రాణి సంరక్షణకు చేసిన కృషిని గుర్తించి వారికి మేమంటొలు అందజేశారు. పునకల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు అనంతరం గ్రామపంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండలంలోని రోటి గూడ గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని చింతగూడ గ్రామంలో నూతనంగా నిర్మించే సైడ్ ట్రేడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా ఉంటుందన్నారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కవ్వాల్ టైగర్ జోన్ లో భారీ , వాహనాల రాకపోకలపై త్వరలో నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. త్వరలో మంత్రులు సీతక్క కొండ సురేఖ ఈ ప్రాంతంలో పర్యటించి ఇక్కడి ప్రజా సమస్యలను తెలుసుకుంటారన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ దేయమన్నారు. ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలవాలని కోరారు కార్యక్రమంలో, ఎఫ్ ఆర్ వో సుష్మారావు, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఏపీఎం బుచ్చన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం, పార్టీ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్ ఇసాక్, మోహన్ రెడ్డి సుభాష్ రెడ్డి, కరుణాకర్ మత్స్య శంకరయ్య, మల్క లక్ష్మణ్ ఆర్ ఎ సిరీస్, పసియుల్లా రమేష్ ఇందయ్యా నందు నాయక్ పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదులకు భూమి పూజ

**ఇచ్చోడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలంలోని కేజీబీవి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో మెరుగైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో విద్యార్థుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణానికి 2.30 లక్షల వ్యవయంతో తరగతి గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గురుకులాలు, కేజీబీవీ మోడల్ పాఠశాల నిర్మించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, మాజీ జెడ్పిటిసి సుధాకర్, మాజీ సర్పంచ్ లింబాజి, లస్మన్న, అఫ్రోజ్, నితిన్, అనిల్, సంతోష్, మహేందర్, రాకేష్, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగదంబ మాత ఆలయాన్ని దర్శించుకున్న అదిలాబాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని కేలాపూర్‌లోని ప్రసిద్ధిగాంచిన జగదంబ మాత ఆలయాన్ని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి. తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని ఏడ్బిడ్-వెంకటాపూర్-చించాల-తరోడ గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా సభ్యత్వ కో-ఆర్డినేటర్ సుష్మా రెడ్డి, నాయకులు సాళ్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి బిజెపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని వెల్లడించారు. మండలంలో నిర్దేశించిన గడువులోగా సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మండల కో-ఆర్డినేటర్ సతీష్ రెడ్డి, మాజీ సర్పంచులు నిమ్మ పోతన్న, స్వర్ణలత దత్త్రాత్రి, మాజీ ఉప సర్పంచ్ ఉదయ్, నాయకులు సాయికిరణ్, శివరాం, రాము, రవికుమార్, స్వామి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో జిల్లా మొదటి స్థానంలో నివాలి



**ఇచ్చోడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

బీజేపీ సభ్యత్వ నమోదు చివరి దశలో ఉండడంతో జిల్లాలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని దిగ్నూర్, గంగాపూర్, బోస్రా గ్రామాలలో పర్యటించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా పని చేయాలని, బూతు స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, నియోజకవర్గ ఇంచార్జ్ బాబురావు, బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ మేకల వెంకన్న,అల్కే గణేష్, నానం రమణ, కొత్త శంకర్, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపు



**ఉట్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన వెడ్మ మనిషాను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడేతత్త్వం పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో లక్ష్యం గొప్పదై ఉండాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు బానిస కావద్దని, నిత్యం పుస్తకాలను చదువుతూ ఉండాలని సూచించారు. సమాజంలో అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. మనీషా వైద్య రంగంలో ఉన్నత చదువుల చదువుకొని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనీషా కుటుంబ సభ్యులు వెడ్మ శ్యామ్ రావ్ ఉన్నారు.

## అధ్యాపకుల సంఘం
# ప్రధాన కార్యదర్శిగా జాదవ్ బలరాం

**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**



రాష్ట్ర రాజధానిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అద్యాపకుల సంఘం ఎన్నికలలో నేరది గొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు బలరాం జాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు. ఇందుకుగాను పలువురు ప్రముఖులు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లాల , ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతు ఇంటర్మీడియట్ వ్యవస్థను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడంలో తనవంతు పాత్ర పోషిస్తానని చెప్పారు.

# వాహనం ఢీకొని మహిళ మృతి

**ఇచ్చోడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని నాలుగు లైన్ల జాతీయారాదారి నిర్మల్ బైపాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మతిస్థిమితం లేని మహిళ మృతి మృతి చెందింది. సుమారు 55 సంవత్సరాల వయస్సు గల మహిళ మృతి చెందినట్లు ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్ తెలిపారు. చనిపోయిన మహిళ మృతదేహాన్ని ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు.



### గిరిజన సంప్రదాయాలను

## కాపాడేది ఆదివాసీలే

**దండేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
గిరిజన సంస్కృతీ, సంప్ర దాయాలను కాపాడేది ఆదివాసి గిరిజనులేనని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు అన్నారు. గుడిరేవు గోదావరి నది ఒడ్డున పద్మల్‌పూరీ కాకో ఆలయంలో ఆదివారం దండారీ ఉత్స వాలు అట్టహా సంగా ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద ఎత్మై మాల్ పేన్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం పద్మల్‌పూరీ కాకో అమ్మవారికి యేటా దసరా ముందు గోదావరి పుణ్యస్నానం ఆచరించి ఐదు రోజుల పాటు పూజలు చేస్తారన్నారు. కొత్త ధాన్యం తో కాకో అమ్మవారికి నైవేద్యం వండి సమర్పిం చారు. అనంతరం గిరిజనులతో సమావేశం నిర్వ హించి దండారీ ఉత్సవ వేడుకలపై చర్చించారు. ఆలయ కమిటీ చైర్మన్ కుడిమేత సోముపటేల్, రాయిసెంటర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఆల య నిర్వాహకులు లింగారావు, కాంతరావు, లచ్చుపటేల్, నరేందర్ పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో

## దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆరు నెలల క్రితం ఆదివాసి మహిళ సాధారణ మరణం పై ప్రస్తుతం కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం మార్చి నెలలో జరిగిన సంఘటనలపై ప్రస్తుతం వీడియోలను ఫోటోలను తీస్తూ, దుష్ప్రచారం చేస్తూ ఉన్న వీడియోలను ఇతరులకు పంపిన ఫార్వర్డ్ చేసిన, గ్రూపు అడ్మిన్ లపై, ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. కావాలని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.



## పార్టీని బలోపేతం చేయాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భేటీ అయి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని మహేష్ గౌడ్ సూచించినట్లు ఆయన తెలిపారు.



# త్వరలోనే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సింగరేణికి భవిష్యత్తు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి, కాంట్రాక్టు, రిటైర్డ్ కార్మికుల ఆత్మీయ సదస్సు శ్రీరాంపూర్‌లో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కంటే సింగరేణి కార్మికులకు మెరుగైన లాభాల వాటా ఇప్పించామన్నారు. అందులో భాగంగా కాంట్రాక్టు కార్మికులకు సైతం రూ.5 వేలు అందించేందుకు కృషి చేశామన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికులకు సైతం తెల్లరేషన్ కార్డులు ఇప్పి స్తామని, అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తా మన్నారు. సింగరేణిలో ప్రభుత్వ జోక్యం పెరిగిందని కొన్ని యూనియన్లు ఆరోపణలు గుప్పిస్తున్నాయని, కానీ ప్రభుత్వ సహకారం లేనిదే ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి మనుగడ సాగించలేదన్నారు. ఈ విషయంపై అవగాహన లేని యూనియన్లు ప్రభుత్వాన్ని తప్పుపట్టడం సరికాదన్నారు. కార్మి కుల సంక్షేమం దృష్ట్యా తాము సంస్థను ఎల్లవేళలా కాపాడుతామని హామీ ఇచ్చారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల బోర్డు చైర్మన్, జేబీసీసీఐ సభ్యుడు బి.జనక్ ప్రసాద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. యూనియన్, ప్రభుత్వం కార్మికులకు చేస్తున్న సేవలను తెలిపారు. ఏరియా ఉపాధ్యక్షుడు జె. శంకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్‌కు చెందిన సీనియర్ నాయకులు, నాయకులు నర్సింహారెడ్డి, స్వామి, భీంరావు పాల్గొన్నారు.



## ఉట్నూర్ ఏజెన్సీ బంద్ వాయిదా

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లిలో అనుమతి లేని నివాస గృహాల కూల్చివేత వివాదం ఉద్రిక్తతకు దారితీస్తోంది. అక్రమ కట్టడాలను కూల్చివేయడంపై గిరిజనేతరుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలకు దిగారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా దశాబ్దాల తరబడి కలిసిమెలిసి జీవిస్తున్నామని, అధికారులు ఇప్పుడు ఆదివాసీ చట్టాల పేరిట ఇల్లు తొలగించడం ఎంత వరకు సమంజసమన్నారు. కొంత మంది అధికారులు ఏజెన్సీలో అశాంతిని ప్రేరేపిస్తూ.. ఇరువర్గాల మధ్య చిచ్చు పెడుతున్నారని గిరిజనేతర ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. అక్రమ కూల్చివేతలకు నిరసనగా స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు మూసివేసి నిరసన చేపట్టారు. ప్రభుత్వం అక్రమ కట్టడాల పేరిట ఏజెన్సీలో ఇళ్ల నిర్మాణాలను కూల్చివేస్తే గిరిజనేతరుల ఐక్యవేదికతరపు ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. 8వ తేదీన ఏజెన్సీలో బంద్ పిలుపు చేపట్టాలని నిర్ణయించిన ప్పటికి సంఘం నాయకుల సూచన మేరకు బంద్ పిలుపు విరమిస్తున్నట్లు తెలిపారు.

## అడెల్లి పోచమ్మకు.. చేనేత పట్టు చీర సమర్పించిన పద్మశాలీలు



**సారంగాపూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారికి ఆదివారం గంగనీళ్ల జాతర సందర్భంగా ఉదయం ఐదుగంటలకు అమ్మవారికి పుట్టింటి చీరే. సారె గా పద్మ శాలి వంశస్థులు సమర్పించగా ఆలయ పూజరి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలుగా ఉండేలా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నారు. అనంతరం మండల పద్మ శాలి సంఘం సభ్యులు మాట్లాడారు. అడెల్లి శ్రీ మహా పోచమ్మ పద్మశాలిలా ఆడబిడ్డగా.. ప్రతి యేటా ఆనవాయితీగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ అధికారికంగా జాతర సందర్భంగా మొదటగా అమ్మవారికి పద్మశాలి వంశస్థులు చేనేత వస్త్రాలు సమర్పించేలా జి.ఓ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పద్మ వీరయ్య,మండలంలోని ఆయా గ్రామాల పద్మ శాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన గంగ నీళ్ల జాతర

సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ మహా అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతర భక్తుల పాలిట కొంగు బంగారం, జిల్లా ప్రజల ఇలవేల్పుగా వెలుగొందుతుంది. నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం అడెల్లిలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయంలో గంగనీళ్ల జాతర ఆదివారం వైభవంగా కొనసాగింది. ప్రతి సంవత్సరం విజయదశమికి ముందు అడెల్లీ పోచమ్మ ఆలయంలో ఈ గంగనీళ్ళ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈయేడు కూడా అంతే వైభవంగా ఈ జాతర కొనసాగింది. ఈ జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో అడెల్లి భక్తి జనసంద్రంగా మారిపోయింది. అయితే ఈ జాతర విశిష్టత ఏమిటంటే అమ్మవారి నగలను పవిత్ర గోదావరి నదికి తీసుకువెళ్ళి ఆ నదీ జలాలలో వాటిని శుద్ధి చేసి తిరిగి తీసుకువచ్చి అమ్మవారికి అలంకరించడం. దసరాకు ముందు నుండే ఈ వేడుకను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పలు గ్రామాలకు చెందిన భక్తులు ఆలయ సిబ్బంది, అర్చకుల సమక్షంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి నగలను ఓ పసుపు బట్టలో మూటకట్టి, ఆ మూటను నెత్తినపెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అనంతరం అమ్మవారి నగల మూటను నెత్తన పెట్టుకొని పాదయాత్రగా దిలావర్ పూర్ మండలం సాంగ్వి గ్రామంలో గోదావరి నదికి తీసుకువెళ్ళారు. గోదావరి జలాల్లో వాటిని శుద్ధి చేసి మళ్లీ కాలినడకనే అడెల్లికి తిరుగుపయనమయ్యారు. అమ్మవారి నగలతో సాగిన ఈ ఊరేగింపునకు దారిపొడవున భక్తులు హారతులు పట్టారు. భక్తులు అమ్మవారి నగల మూటను తాకేందుకు పోటీ పడ్డారు. అమ్మవారి నగల మూటను స్పృశిస్తే అంతా మంచి జరుగుతుందని, కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం. అమ్మవారి నగలతో గోదావరి నదికి బయలుదేరి వెళ్ళిన భక్తులు తమ వెంట గోదావరి జలాలను తీసుకు వచ్చారు.

ఆ నీటిని ఇళ్లలో, పంటపొలాల్లో చల్లితే మంచి జరుగుతుందని వారి నమ్మకం. మరోవైపు అమ్మవారి నగల మూటతో సాగిన ఊరెగింపును తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో బయలుదేరారు. డప్పు చప్పుళ్లు.. భక్తుల నృత్యాలు.. శివసత్తుల పూనకాలతో ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. దారిపొడవున అమ్మవారి ఆభరణాలపై భక్తులు పసుపు, నీళ్ళు చల్లుతూ, మొక్కులు తీర్చుకున్నారు. శోభాయాత్ర ఆలయానికి చేరుకున్న అనంతరం ఆలయ ప్రధా న అర్చకుడు అమ్మవారి ఆభరణాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతరకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహే శ్వర్ రెడ్డి, ఎస్పీ జానకి షర్మిల హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

## బంజారా భవన్‌కు భూమి పూజ

### హాజరైన ఎమ్మెల్యే, ఎంపీ



**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని -కై-లాష్ నగర్‌లో బంజారా భవన్ నిర్మాణానికి ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులతో రూ. 200 లక్షలతో ఎంపీ నగేష్, గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లతో కలిసి శంకుస్థాపన చేసిన ముందుగా బంజారా సాంప్రదాయంగా జగదాంబ దేవి, సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్, సంత్ శ్రీ రామారావ్ మహరాజ్‌కి ప్రత్యేక పూజలు చేసి భోగ్ సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బంజారా సంఘం అధ్యక్షులు సురేష్ రాథోడ్, మాజీమంత్రులు అమర్ సింగ్ తిలావత్, బాబురావు చౌహాన్, రాథోడ్ జనార్ధన్, కౌన్సిలర్లు పవన్ నాయక్, రఘుపతి, రాము, నాయకులు రాథోడ్ జనార్ధన్, నరేష్ జాదవ్, రెడ్యా నాయక్, భీమ్రావు , తదితరులు పాల్గొన్నారు.

### కడుపు నొప్పి భరించలేక

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**దిలావర్‌పూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
దిలావర్‌పూర్ మండల కేంద్రంలో కడుపునొప్పి భరించలేక ఆసుపత్రిలో చూపించుకునే ఆర్థిక స్థోమత లేక జీవితంపై విరక్తి చెంది ఆడెపు రాజు (37)అనే వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెల్లిన ఆడెపు రాజు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలం నుంచి రాజు కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని బాధపడేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. చెరువు వైపు వెళ్లిన వ్యక్తులు తేలియాడుతున్న శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి శవాన్ని బయటకు తీయడంతో ఆడేపు రాజుగా గుర్తించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై సందీప్ తెలిపారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ముథోల్ మండలంలోని రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం సీఈవో సాయి రెడ్డి తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం బిద్రెల్లి, ముథోల్, బాసర సొసైటీ గిడ్డంగుల్లో మక్కలు, డీఏపీ, శనిగా బస్తాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంచడమే సహకార సంఘం లక్ష్యం అని పేర్కొన్నారు.

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

https: epaper.prabhathasamacharam.com

# సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం



- విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం-నూతన రంగాల్లోకి ప్రవేశం
- సింగరేణి ఖాళీ ప్రదేశాల్లో ఇకపై గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు
- సింగరేణి ప్రాంతాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు!
- వైద్య సేవల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు
- దసరా సందర్భంగా అన్ని గనుల్లో విందు, ఉత్పాదకత పెంపుదలపై అవగాహన
- సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఈ నెలలో లాభాల వాటా
- దీపావళి బోనస్‌లు, పండుగ అడ్వాన్స్‌లు కలిపి రూ. 1261 కోట్ల చెల్లింపు
- సింగరేణి చరిత్రలోనే అత్యధికం

(ప్రభాత సమాచారం సింగరేణి ప్రతినిధి)

సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపందిస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడంలేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.
లాభాల వాటా, దీపావళి బోనస్‌లు, పండుగ అడ్వాన్స్‌లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు
సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్‌ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి గనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు..**

సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు. కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు.

**సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పబోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల పరిమితి రూ. 8 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు**

రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం అమలు జరుపుతున్న సీ.పీఆర్ఎంఎస్ వైద్య సేవల పరిమితిని 8 లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. వారి సొంత గృహాలకు స్థలాలు కేటాయింపుపై త్వరలో వివరాలు సేకరించి చర్చిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదలపై కూడా ఆలోచిస్తామని, తగు నిర?యం తీసుకుంటామన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నప్పటికీ తమ ప్రాంతంలో హైదరాబాద్ తరహా అత్యుత్తమ స్థాయి విద్యను అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి కార్మికులకే కాక ఇతరులకు కూడా విద్య, వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశామని, ఇక ముందు కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి వారికి బోనస్ ను అందిస్తున్నామని ఇది ఇకపై కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపాన్యాసం చేశారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనమనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణ రావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తూ సింగరేణి కార్మిక సంక్షేమానికి, సమీప గ్రామాల అభివృద్ధికి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై పలు సూచనలు చేశారు.

**లాభాల వాటా టాపర్ శ్రీనివాస్‌కు రూ. 3.24 లక్షల బోనస్..**

సింగరేణి వ్యాప్తంగా అత్యధిక లాభాల వాటా పొందిన కార్మికులు అధికారులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, చెక్కుల్ని ప్రదానం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్.డి.ఎల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ 304 రోజులు పని చేసి రూ.3 లక్షల 24 వేల 150 రూపాయల లాభాల వాటాను పొంది సింగరేణి టాపర్‌గా నిలిచాడు. ఆ తర్వాత కార్మికులు జెస్సి రాజ్ రూ. 3 లక్షల పదివేలు, ఎ.శ్రీనివాస్ రూ. 3 లక్షలు, ఎం.తిరుపతి రూ. 3 లక్షల రూపాయల లాభాల వాటా పొందారు. కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాయలు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

## కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఇన్సురెన్స్ అమలు చేయాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని, జీవోప్రకారం వేతనాలు రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శ్రీకాంత్, నరేష్, రాజేందర్, శంకర్, రమేష్, అనీల్, శంకర్, రాజ్‌కుమార్, వసంత్, అశోక్, భార్గవ్ పాల్గొన్నారు.



## తప్పులు దొర్లకుండా డిజిటల్ కార్డు సర్వే నిర్వహించాలి



**ఇచ్చోడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఏ విధమైన తప్పులు దొర్లకుండ పారదర్శకంగా డిజిటల్ కార్డు సర్వే నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో జితేందర్ రెడ్డి రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అడగామా (బి) గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఇలాంటి తప్పులు దొరలపై కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మణ్ తో పాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అమ్మవారి దర్శనానికి వెళ్లి అనంతలోకాలకు



**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రలోని కేలాపూర్ శ్రీ జగదంబ మాత దర్శనానికి వెళ్లిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై తిరిగివస్తూ ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ రోజు (ఆదివారం) తెల్లవారుజామున జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా.. జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్ ప్లాజా సమీపంలోకి రాగానే.. రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వేగంగా ఢీకొన్నారు. ఈ దుర్ఘటనలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ కాలానికి చెందిన హర్షవర్ధన్ (17)అక్కడికక్కడే మరణించగా.. జైనత్ మండల కేంద్రానికి చెందిన నీరజ్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు నీరజ్‌ను హుటాహుటిన రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రిమ్స్‌లో చికిత్స పొందుతున్న నీరజ్ రెడ్డి పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న మండల పోలీసులు హర్షవర్ధన్ మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. కాగా ప్రమాదానికి అతివేగమే కారణం అయి ఉండచ్చు అని పోలీసులు భావిస్తున్నారు.

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# స్కందమాత అవతారంలో అమ్మవారు

## బాసరలో ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు

## ఐదవ రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి దర్శనానికి తరలిస్తున్న వేలాది మంది భక్తులు

**బాసర, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసరలోని చదువుల తల్లి కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగితున్నయి. సోమవారం ఐదవ రోజు అమ్మవారు స్కంద మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు విశేష అర్చన నిర్వహించి పెరుగు అన్నం నైవేద్యంగా సమర్పించారు. వేకువజామున 5 గంటల నుండి అమ్మవార్ల దర్శనానికి భక్తులు తరలివస్తున్నారు. భక్తులు గోదావరి నది లో పుణ్య స్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో అభిషేక అర్చన పూజలు చేశారు. అనంతరం భక్తులు తమ చిన్నారులకు ఆలయంలోని అక్షరాభ్యాస మండపంలో అక్షరాబ్యాస పూజలు జరిపించి ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధిలోని నిత్యాఅన్నదన సత్రంలో భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్








- ప్రతిభ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
- పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రతిభ ఉన్న వెలుగులోకి రాని అనేక మంది క్రీడాకారులు ఉన్నారని, అలాంటి వారిని క్రీడల్లో ప్రోత్సహించేందుకు సీఎం కప్ 2024 నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. సీఎం కప్ 2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానం నుంచి కలెక్టరేట్ చౌక్ వరకు టార్చ్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, తో కలిసి ఆయన టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో యువ క్రీడాకారులతో పాటు అనేక మంది యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రీడాకారులు ఎన్నో క్రీడల్లో రాణించేందుకు ఉత్సాహంతో ఉన్నారని తెలిపారు. అయితే అలాంటి వారిలో ప్రతిభ ఉన్నప్పటికీ దానిని వెలికి తీసి అవకాశం రావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పట్టణంలోని క్రీడాకారులతో సమానంగా గ్రామీణ క్రీడాకారులు కూడా అన్ని రంగాల క్రీడల్లో రాణిస్తూ తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలియజేశారు. అయితే అలాంటి వారికి సరైన గుర్తింపు లేక అవకాశాలు రాక వెలుగులోకి రాలేకపోతున్నారని తెలిపారు. అలా ప్రతిభ ఉండి వెలుగులోకి రాని వారిని గుర్తించి క్రీడల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ 2024 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాలను ప్రతిభ ఉన్న క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులతో పాటు పట్టణ క్రీడాకారులకు క్రీడల్లో రాణించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే, క్రీడాభివ ృద్ధికి క ృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు వెనకడుగు వేయకుండా అవకాశాలను అందిపుచ్చుకొని, క్రీడల్లో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

సోయా పంట 10 నుండి 12 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే రామారావు పటేల్ కోరారు. సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తరుణంలో ప్రభుత్వం ద్వారా ఎకరానికి 6 క్వింటల్లా సోయా కొనుగోలు నిర్ణయించింది. రైతు పండించిన పంట ఎకరానికి 10 నుండి 15 క్వింటల్లా దిగుబడి రావడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి కి ఎకరానికి 10 నుంచి 12 క్వింటల్ల సోయా కొనుగోలు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.



విలేకరులు కావలెను

ప్రజాసమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బ్యూరో ఇన్‌చార్జీలు, జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ ఇన్‌చార్జీలతో పాటు మండల విలేకర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి.

సయ్యద్ కరీం
ప్రధాన సంపాదకులు
ప్రభాత సమాచారం డిజిటల్ మీడియా
9440977660, 9110718194

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక

## రిమ్స్‌లో మరిన్ని వైద్య సేవలు..

# అందించేందుకు కృషి

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేందుకు రిమ్స్ ఆసుపత్రిలో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ శుద్ధీకరణ (డయాలసిస్) యంత్రాలను రూమ్స్ సూపరిండెంట్ డాక్టర్ అశోక్, ఇతర వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ రిమ్స్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఉపయోగార్థం ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగు కిడ్నీ శుద్ధీకరణ యంత్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని, ఇది ఎంతో శుభ సూచకమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్నటువంటి 11 కిడ్నీ శుద్ధీకరణ యంత్రాలకు అదనంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా డయాలసిస్ బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు, బాధితులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు కే. వెంకట్ రెడ్డి, డాక్టర్ చందు, ఆర్ఎంఓ డాక్టర్ కమలాకర్, వైద్యులు రమాదేవి, నర్సింగ్ సూపర్డెంట్ రమాదేవి, ఇంచార్జ్ జిల్లా మేనేజర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ గణేష్, ఇంచార్జ్ డయాలసిస్ సెంటర్, వైద్య బృందం పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రజల అవసరాలు గుర్తించి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాలను అన్ని విధాలుగా అభివ ృద్ధి పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం జన్నారం మండలంలోని కామన్ పల్లి, పొన్కల్, తపాల్-పూర్, చింతగూడా, గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రైమరి హెల్త్ సెంటర్లు, సిసి రోడ్లు, డ్రైనేజ్, పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఎఫ్బిఓ, ఎఫ్ఎస్ఓ భవనాలను ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం క ృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివ ృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో అటవి శాఖమంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లాలో పర్యటిస్తారని అన్నారు. కవ్వాల్ టైగర్ జోన్‌లోని జంతువులు, చెట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.